క్లుప్తంగా

కుల గణన చేపట్టాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న విప్ ఆది శ్రీనివాస్ తదితరులు

వేములవాడ: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించే బీసీల పోరు గర్జన పోస్టర్‌ను ఆదివారం పట్టణంలో ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి కుల గణన నిర్వహించి రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ల పెంపుపై ముందడుగు వేశారన్నారు.

గోవిందరాజులస్వామి సన్నిధిలో పూజలు



చందుర్తి: సనుగుల శ్రీగోవిందరాజులస్వామి సన్నిధిలో విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సౌభాగ్యాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కాంగ్రెస్ మండల నాయకులు, స్థానిక రైతులు తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి


కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇస్తున్న పూర్ణిమ

ఎల్లారెడ్డిపేట: మండలంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ఆదివారం కరీంనగర్‌లో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ కలిసి వినతిపత్రం అందజేశారు.

న్యాయవాదికి సన్మానం


అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

తంగళ్లపల్లి: సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బద్దెనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది సజ్జనం అనిల్‌కుమార్‌ను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అంజయ్యగౌడ్, సిలివేరి నర్సయ్య, ఆవునూరి వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషి


కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

ఎల్లారెడ్డిపేట: పద్మశాలీ సంఘం అభివృద్ధితో పాటు శ్రీమార్కండేయస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆలయంలో పద్మశాలీ సంఘం సభ్యులు ఆదివారం కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకొని పచ్చడి స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇటీవల ఆలయానికి రూ.50వేలు తనవంతుగా ఖర్చు చేసి కుర్చీలు వితరణ చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోనరావుపేట: ధర్మారంలో ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆదివారం ప్రారంభించారు. మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, నాయకులు సురేశ్, తిరుపతి, విజయ్, దేవరాజు, రాములు, రవి, జయశ్రీ, రవీందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా మహేశ్

రుద్రంగి: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఉగాది పండగ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇప్ప మహేశ్, ప్రధాన కార్యదర్శిగా చేలుకల తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా ఎర్రం నరసయ్య, సభ్యులుగా సాన వెంకటరెడ్డి, ఎర్రం రాజన్న ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు.

కోరెం కొండ పోచమ్మ ఆలయానికి సీసీ రోడ్డు



బోయినపల్లి: కోరెం కొండ పోచమ్మ ఆలయానికి వెళ్లేందుకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. కొద్ది సంవత్సరాలుగా ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తారు. ఆషాడ మాసంలో ఎక్కువగా వస్తారు. ఆలయానికి రావడానికి బీటీ లేదా సీసీ రోడ్డు వేయాలని కొద్దికాలంగా భక్తులు కోరుతున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో రూ.50లక్షల అంచనాలతో నిధులు మంజూరు కాగా.. సీసీ రోడ్డు పనులు పూర్తయినట్లు గ్రామస్తులు తెలిపారు.

పారిశుధ్య లోపం.. ప్రజలకు శాపం



కోనరావుపేట: కోనరావుపేటలో పారిశుధ్య లోపం నెలకొంది. బస్టాండ్ ప్రాంతంలో చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో పేరుకుపోతోంది. బస్టాండ్ వద్ద ఉన్న మీసేవ పక్కనున్న చెత్తను కొన్ని రోజుల నుంచి తొలగించడం లేదు. ప్రస్తుతం వివిధ సర్టిఫికెట్ల కోసం గ్రామాల నుంచి ప్రజలు చాలామంది వస్తున్నారు. చెత్తను తొలగించాలని కోరుతున్నారు.


వేములవాడఅర్బన్: ఆస్ట్రియా దేశ రాజధాని వియన్నాలో కలుసుకున్న తెలుగువారు


కోనరావుపేట: కనగర్తిలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు


బోయినపల్లి: రామాలయంలో పంచాంగ శ్రవణం


రుద్రంగి: పంచాంగ శ్రవణం చేస్తున్న పండితులు


ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో పంచాంగ శ్రవణానికి హాజరైన గ్రామస్తులు

సంబరంగా ఉగాది

జిల్లావ్యాప్తంగా ఆదివారం విశ్వావసు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సంవత్సరం రాశి ఫలాలు, వర్షాలు తదితర అంశాలపై వివరించారు. ఇళ్లలో తీపి వంటకాలతో పండగను సంతోషంగా జరుపుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


వేములవాడ: బీజేపీ కార్యాలయంలో మహిళలను సన్మానిస్తున్న నాయకులు


బోయినపల్లి: ఎమ్మెల్యే సత్యంకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ముస్తాబాద్‌లో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు హరీశ్‌శర్మ


వీర్నపల్లి హనుమాన్ దేవాలయంలో..


తంగళ్లపల్లి: ఇందిరమ్మకాలనీ పద్మశాలీ సంఘంలో ఉగాది వేడుకలు


చందుర్తి మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం


ఇల్లంతకుంట: ఆర్యవైశ్య భవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో..

కవి సమ్మేళనంలో మానేరు కవులు



సిరిసిల్లకల్చరల్: రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారికంగా ఆదివారం నిర్వహించిన విశ్వావసు నామ ఉగాది వేడుకల్లో జిల్లాలోని మానేరు రచయితల సంఘం కవులకు అవకాశం లభించింది. రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ ఆహ్వానం మేరకు మారసం కవులు జూకంటి జగన్నాథం, నేషనల్ బుక్ ట్రస్టు ఉప సంపాదకుడు డాక్టర్ పత్తిపాక మోహన్, ఆడెపు లక్ష్మణ్, ఈడెపు సౌమ్య ప్రభుత్వం నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉగాది కవితల గానంతో హైదరాబాద్ వాసులను అలరించారు. కవి సత్కారాలు అందుకున్నారు. మారసం కవులను జిల్లాకు చెందిన టీవీ నారాయణ, రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి, కవులు అంకారపు రవి, దూడం గణేశ్, మడూరి అనిత, శ్రీమతి తదితరులు అభినందించారు.

వడగండ్ల వానలు పడకుండా ముడుపు


ఆలయంలో ముడుపు కడుతున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: వడగండ్ల వానలు పడొద్దని కోరుతూ నారాయణపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులు ముడుపు కట్టారు. ప్రతీ సీజన్‌లో ఇలా ముడుపు కడితే వడగండ్ల వర్షాలు పడకుండా పంటలకు నష్టం జరుగకుండా ఉంటుందని రైతుల నమ్మకం. వేదపండితులు వేణుగోపాలచారి ప్రత్యేక పూజలు చేసి ఐదు కొబ్బరి కాయలతో రైతులతో ముడుపు వేయించారు. ఆలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హన్మండ్లు, మాజీ సర్పంచ్‌లు దొమ్మాటి నర్సయ్య, నిమ్మ నారాయణరెడ్డి, నిమ్మ మల్లారెడ్డి, సూర నర్సయ్య, మహేందర్, మహిళలు, హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఐఎంఏ అధ్యక్షులు, డాక్టర్లు తదితరులు

వేములవాడ: పోలీస్, ప్రెస్, లాయర్స్, డాక్టర్స్, టీచర్స్, లయన్స్ వృత్తి సంఘాల మధ్య జరిగే ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలకు వేములవాడ వేదికైంది. జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు నాగమల్ల శ్రీనివాస్ ప్రత్యేక ఆలోచనతో డాక్టర్ స్వామి సహకారంతో ఆరు విభాగాలతో క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఈనెల 31న పోటీలను ప్రారంభించనున్నారు. వేములవాడ, సిరిసిల్ల జట్లు పోటీ పడనున్నాయి. బైపాస్ రోడ్డులోని బాలానగర్ వద్ద గ్రౌండ్ సిద్ధం చేశారు.

అందరి సహకారంతో..

ఐఎంఏ జిల్లా శాఖ అధ్యక్షుడు నాగమల్ల శ్రీనివాస్ సూచన మేరకు జిల్లాలో మొదటిసారి ఆరు విభాగాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అందరి సహకారంతో టోర్నమెంట్ ఆర్గనైజ్ చేస్తున్నాం.

– డాక్టర్ జి.అభినయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ

నిధులు తేలేక ఆరోపణలు


మాట్లాడుతున్న జిందం చక్రపాణి

సిరిసిల్లటౌన్: ఏడాదిన్నర కాలంగా సిరిసిల్ల పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ నేతలు నిధులు తేలేక మాజీ పాలకవర్గంపై నిందారోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగిపోకముందే అప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న సిరిసిల్ల ఎమ్మెల్యే తారకరామారావు సిరిసిల్లకు రూ.55కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు కల్లూరి రాజు, దార్ల సందీప్, లింగంపల్లి సత్యనారాయణ, అన్నారం శ్రీనివాస్, అడ్డగట్ల మురళి, ఒగ్గు రాజేశం, నర్మెట ప్రభుదాస్, మ్యాన రవి, రిక్కుమల్ల సంపత్, ఎండీ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఇల్లంతకుంట: అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లలో మండలంలో రాత్రిపూట అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు తహసీల్ కార్యాలయ సిబ్బంది శనివారం అర్ధరాత్రి గస్తీ నిర్వహించారు. తాళ్లపల్లి గ్రామం వద్ద ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసన్నపల్లె గ్రామానికి చెందిన వడిజే అఖిల్(27)పై కేసు నమోదు చేసి ఆదివారం రిమాండ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించాలని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాగండ్ల భూమేశ్ అన్నారు. నిమ్మపల్లిలోని యువకులకు వాలీబాల్ కిట్ ఆదివారం అందజేశారు. నాయకులు దర్ర రవి, ఇద్దగిరి నరేశ్, లంబ తిరుపతి, మహేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్‌కు నివాళి

కోనరావుపేట: మరిమడ్లలో పాస్టర్ ప్రవీణ్‌కు నివాళి అర్పించారు. పాస్టర్ హత్యను నిరసిస్తూ మరిమడ్లలో శాంతియుత ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. పాస్టర్లు గడప జీవరత్నం, మల్యాల పౌల్, గడప సంసోన్, సంఘస్తులు, విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్డు



ముస్తాబాద్: చిప్పలపల్లి నుంచి బండలింగంపల్లికి వెళ్లే రహదారి కిలోమీటర్ మేర ధ్వంసమైంది. పంచాయతీరాజ్ శాఖకు చెందిన రహదారి విస్తరణ పనుల్లో కిలోమీటర్ వరకు పనులు చేపట్టలేదు. దీంతో ఐదేళ్లుగా రోడ్డు మరమ్మతు పనులు కూడా చేపట్టలేదు. రోడ్డు గుంతలుగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చందుర్తి: మర్రిగడ్డ గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అందజేసిన చెత్త బండిని పంచాయతీ సిబ్బంది గాలికొదిలేశారు. వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారైనా మర్రిగడ్డ గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు ఆనుకొని చెట్ల కింద చెత్త బండ్లను నిలపడంతో రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల లైట్లకు దారి సక్రమంగా కనిపించక వాటికి తాకి కింద పడ్డ సంఘటనలున్నాయని, వాటిని అక్కడి నుంచి తరలించాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కవిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మర్రిగడ్డ, సెల్ నం.: 7013043086

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం


పెద్ద లింగాపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ సంచులు దించుతున్న సిబ్బంది

ఇల్లంతకుంట: మండలంలోని యాసంగి సీజన్ వడ్లను కొనుగోలు చేసేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్లో ఆయా గ్రామ మహిళా సంఘాలకు కేటాయిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఐకేపీ మండల ఏపీఎం వాణిశ్రీ తెలిపారు. మండలంలో గాలిపెల్లి సొసైటీ పరిధిలో 6 వడ్ల కొనుగోలు కేంద్రాలు, ఇల్లంతకుంట సొసైటీ పరిధిలో 19 కొనుగోలు కేంద్రాలు, డీసీఎం పరిధిలో మూడు వడ్ల కొనుగోలు కేంద్రాలవారీగా వానాకాలంలో కొనుగోలు చేశారు. ఈసారి యాసంగి సీజన్లో 28 సెంటర్లలోని వడ్ల కొనుగోలు బాధ్యతలను ఆయా గ్రామైక్య సంఘాలకు అప్పజెప్పారు. ఇల్లంతకుంట, గాలిపెల్లి, సొసైటీల కార్యవర్గాన్ని ఇటీవల రద్దు చేశారు. కార్యవర్గాన్ని పునరుద్ధరించాలని హైకోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్న వారికి ఇప్పటివరకు అధికారాలు తిరిగివ్వలేదు. ఈ నేపథ్యంలో ఇల్లంతకుంట మండల వడ్ల కొనుగోలు కేంద్రాలను ఐకేపీ వారికి అప్పగించారు. ఇల్లంతకుంట, అనంతారం, దాచారం, పెద్ద లింగాపురం, అనంతగిరి తదితర 20 గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు చేరవేశారు.

శిక్షణ ఇస్తాం



ఇల్లంతకుంట మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు చేసేందుకు సర్వం సిద్ధం చేశాం. కమిటీ సభ్యులు, బుక్ కీపర్లు, సెంటర్ ఇన్‌చార్జులకు రెండు రోజుల్లో శిక్షణ ఇస్తాం. సెంటర్లకు కావాల్సిన వేయింగ్ మిషన్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను మండల మార్కెట్ కమిటీ నుంచి తీసుకుంటాం. సెంటర్లలో కనీస వసతులు ఏర్పాటు చేస్తున్నాం.

– కట్ట శ్రీవాణి, ఐకేపీ ఏపీఎం

నేడు రంజాన్


ముస్తాబైన మసీదు

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ముస్లింలు సోమవారం జరుపుకునే రంజాన్ వేడుకలకు జమా మసీద్ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతారం, రహీంఖాన్‌పేట, పెద్ద లింగాపురం, సిరికొండ, ముస్కాన్‌పేట, అనంతగిరి, వంతడుపుల, ఇల్లంతకుంట తదితర గ్రామాల ముస్లింల నమాజ్ కోసం ఇల్లంతకుంటలోని ఈద్గా మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆసిఫ్ రజా తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు నమాజ్ ఉంటుందన్నారు.

మిడ్ మానేరులో ప్రార్థనలు



వేములవాడ: వేములవాడ ముస్లిం యువత మిడ్ మానేరు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫహాద్ పాష, ఇఖ్‌రార్‌పాష, ముషాహిద్, సోఫియాన్, సోహెల్, అద్నాన్, అన్వర్, ఇల్యాస్, అమన్, ఆమేర్, మిన్హాజ్, అజ్మత్, షాహిద్, ఆవేజ్, అర్షద్, మున్నా, సల్మాన్ పాల్గొన్నారు.



ఓమౌజయ ఆశ్రమంలో మహాచండీ యజ్ఞం

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ శివారులోని ఓమౌజయ ఆశ్రమంలో ఉగాది పండుగను పురస్కరించుకొని మహాచండీ యజ్ఞం ఆదివారం నిర్వహించారు. 24 గంటలపాటు ఈ యజ్ఞం కొనసాగించనున్నారు.